RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 188 శుక్రవారం, మే 09 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600




- భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే
- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీలో సీఎం రేవంత్


# ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే

**హైదరాబాద్,మే 8 :** ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహిం చేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

వివరాలు 2లో

# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రేణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్




**న్యూఢిల్లీ,మే8:** భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ,

వివరాలు 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



**ఖమ్మం,మే8:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని

వివరాలు 2లో




# ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు


**సూర్యాపేట,మే8:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి

వివరాలు 2లో

సిద్ధిపేట లో
ఊచిత యూరాలజి వైద్య శిబిరం




# ప్రధాని మోడీ .. ఓ అనికేత్: పవన్ ట్వీట్



**అమరావతి, మే 08:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇల్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' - ఒక పేరు, ఒక సంకల్పం. తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

- ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి



**తిరుపతి, మే 08:** ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకు ంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకు స్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా మార్చే ందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5 వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా

వివరాలు 2లో

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



**న్యూఢిల్లీ,మే8:** భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టసైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ- హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హోటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అను మతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శి స్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించా మని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## జమ్మూ లక్ష్యంగా పాక్ దాడులు

### - అప్రమత్తం అయిన రక్షణ దళాలు

**న్యూఢిల్లీ,మే 8 :** భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజాగా జమ్మూ లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లతో దాడులకు యత్నిస్తున్నట్లు- జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. జమ్మూలోని ఓ ఎయిర్ స్ట్రిప్‌ను పాక్ లక్ష్యంగా చేసుకున్నట్లు- తెలుస్తోంది. మరోవైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు భారీఎత్తున కాల్పులకు తెగబడుతున్నట్లు- సమాచారం. పలుచోట్ల భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. కిష్త్వార్, అఖ్నూర్ సహా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది.

## నేడు జాగృతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### - ఎమ్మెల్సీ కవిత నేతృత్వం

**హైదరాబాద్, మే 8:** భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా శుక్రవారం తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు సంస్థ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల భారీ అంబేదర్ విగ్రహం వరకు సాగనున్న ఈ ర్యాలీకి తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వం వహించ నున్నారని పేర్కొన్నది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్ సిందూర్‌ను ప్రతిఒకరూ బలపరచాలని, వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా వెన్ను దన్నుగా నిలవాలని జాగృతి సంస్థ విజ్ఞప్తి చేసింది. ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చింది.

## ఆపరేషన్ సిందూర్‌పై దుష్ప్రచారం చేస్తే చర్యలు : సీఎస్

**హైదరాబాద్, మే 8:** 'ఆపరేషన్ సిందూర్'పై ఎవరైనా దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. ఈ మేరకు తమ ఎక్స్ అధికారిక హ్యాండిల్‌లో పోస్టు పెట్టింది. 'సోషల్ మీడియాలో చాలామంది ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుడు వార్తల ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. దీంతో ఎంతోమంది భయభ్రాంతులకు గురవుతున్నారు. దుష్ప్రచారం నిరోధానికి మేము సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు' అని హెచ్చరించింది. ఇలాంటి పోస్టులు ఎవరికైనా కనిపిస్తే వెంటనే 8712672222 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సీఎస్‌బీ కోరింది.

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే

(మొదటి పేజీ తరువాయి)

భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు- మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

(మొదటి పేజీ తరువాయి)

పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతు న్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)



అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే టిఆర్‌ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ-యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపా యాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభత రమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

## ఉదయం ఎండ.. సాయంత్రం వాన

### ● మరో మూడ్రోజులు ఇదే పరిస్థితి : వాతావరణశాఖ



**హైదరాబాద్, మే 8 :** రాష్ట్రంలో కొన్నిరోజులుగా భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉదయం నుంచి మధ్యా హ్నం వరకు భానుడి భగభగలు ఉం టుం డగా, సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న మూడ్రోజులు కూడా ఇదే పరిస్థితి ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీలు తకువ నమోదయ్యే అవకాశమున్నదని పేర్కొన్నది. శుక్రవారం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## పొన్నం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు

**దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ 08,మే:** ప్రజానాయకుడు జనహృదయ నేత రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖా మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని హాజరత్ శావాలి దర్గాలో మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలీం,ఎండీ ఆయుబ్ ఖాన్, అహ్మద్ అమీర్ ఖాన్ తదితరులు ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పిఎన్ఆర్





**మన ప్రజా ప్రతినిధి తేదీ 7 4 2025:** గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని తిరుమలగిరి , అనంతారం గ్రామాలకు చెందిన పలువురికి తుంగతుర్తి నియోజకవర్గం అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి పిఎన్ఆర్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ఆదేశాలతో తాను తిరుమలగిరి మున్సిపాలిటీ చెందిన బైరబోయిన కొమరమ్మకు 40 వేలుఅలాగే అనంతారం గ్రామానికి చెందిన కారుపోతుల శ్వేతకు 22 వేల రూపాయల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు ఆదుకునేం దుకే సీఎం రిలీఫ్ ఫండ్ ను ఏర్పాటు చేశారని అన్నారు ఎమ్మెల్యేసారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు నియోజకవర్గంలో తాగు, సాగు నీరుతో పాటు రోడ్లు సిసి రోడ్లు చెక్ డ్యాముల ను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్ సాయి ఉమేష్ నవీన్ బాబు వంశీ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం..

**-ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామను నియోజకవర్గం:**చేర్యాల:సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 19మంది లబ్ధిదారులకు రూ.4,82,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన పోగుల శ్రీకాంత్ ను పరామర్శించారు మెరుగైన వైద్యం కోసం నీలిమ హాస్పిటల్ కి గాని నిమ్స్ హాస్పిటల్ గాని వెళ్లి వైద్యం అందే విధంగా చూస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లు



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఇటీవల జారీ చేసిన ఇన్స్పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం రోజు ఎస్ హెచ్ వో లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ టి. కరుణకర్, ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా డి. రమేష్ భాధ్యతలు స్వీకరించారు.భాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

## జాతీయ రహదారి పక్కన మహిళా మృతదేహం





**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 08:**చేగుంట మండలం చిన్న శివునూర్ వడియారం గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు రహదారి పక్కన మహిళ శవాన్ని కాల్చి వేయడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో మృతదేహాన్ని స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పరిశీలించారు, గుర్తు తెలియని మహిళ శవం ఉన్నట్లు రామయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ కు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న సీఐ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు, అనంతరం రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్ మాట్లాడుతూ గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగిందని, మహిళ సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని కాళ్లకు కడియాలు ఉన్నాయని ఎవరైనా తప్పిపోయినట్లు ఉంటే స్థానిక పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు,

## రజక సంక్షేమ సంఘం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలి ట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను అన్నారు.**

**సూర్యాపేట ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**రజక సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా నూతనకల్ మండలానికి చెందిన వీరమల్ల వెంకన్నను సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం చిలకరాజు శ్రీను మాట్లాడుతూ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ ఆదేశాల మేరకు రజక సంక్షేమ సంఘం అభివృద్ధికి పని చేయాలని కోరారు నూతనంగా సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్ల వెంకన్న మాట్లాడుతూ ... తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీనుకు,రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ కు మరియు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ..... రజకుల ఆకాంక్ష అభివృద్ధి వెనకబాటుతనాన్ని ప్రశ్నించడమే లక్ష్యంగా



అలాగే సూర్యాపేట జిల్లా లో రజకులు ఎదుర్కొంటున్నారని అనేక సమస్యలపై ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సాంఘికంగా రజకులు ముందడుగు వేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు

## భారత ఆర్మీకి రెడ్ సెల్యూట్

**భారత్ అంతరాత్మ కొంతమేరకైనా శాంతించింది**
**భారత మహిళల నుదుటిన సింధూరం చెరిపిన వారికి ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన భారత ఆర్మీకి జేజేలు**
**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య**

**సూర్యాపేట (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**పహిల్గంవ్ లో జరిగిన దాడికి భారత ప్రతీకారం తెలుసుకోవడం పట్ల హర్షం ప్రకటిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ... పాకిస్తాన్ లోనూ, పిఓకే లోనూ ఉగ్రవాద శిబిరాలు ఉన్నాయని



టిఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా ముసుగు అని, తొమ్మిది ఉగ్ర శిబిరాల దాడి అద్భుతమని మొత్తం 21 శిబిరాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని కోట్లి, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాయిద్దీన్, లాంటి లాంటి శిబిరాలను ధ్వంసం చేశారని సుమారు 100 మంది పైగా ఉగ్రవాదులను హతం చేయడం హర్షించదగ్గ పరిణామంఅని భారత్ కేవలం ఉగ్ర శిబిరాలపై దాడులు చేసారని కానీ పాక్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఎల్ఓసి సరిహద్దుల్లో ఉన్న గ్రామాలపై కాల్పులు జరపటం హేయమైన చర్య అని ఆయన అన్నారు.ఆపరేషన్ సింధూర్ కు ప్రపంచ దేశాలు మద్దతు పలకడం సంతోషించదగ్గ పరిణామం అని, భారతదేశం చేసిన దాడి బాధ్యతాయుతమైనదని అందువల్ల మనమంతా భారత సైనికులకు మద్దతుగా నిలబడదామని ఆయన అన్నారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చిలక రాజు శ్రీను, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఇను గుర్తి వెంకటరమణాచారి కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు నిగిడాల వీరయ్య, పిల్లుట్ల కనకయ్య బీసీ విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ పరికే భరత్, ఉన్నారు

## 2.75 లక్షల రూపాయల విలువగల అయిదున్నర కిలోల గంజాయి పట్టివేత

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పిఎస్ గురువారం రోజు అనగా తేదీ 08.05.2025 ఉదయం నిషేదిత గంజాయిని ఏడుగురు వ్యక్తులు,మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్ పి పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించడమైనది.వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి,06 సెల్ఫోన్లు,03 మోటారు సైకిళ్ళు స్వాదీనపరచుకోవడమైనది నిషేదిత గంజాయితో పట్టుబడిన ముద్దాయిలు 1).షేక్ ఫిరోజ్ ఖాన్ ఆర్ /ఓ అశ్వారావుపేట ( వ్యాపారి) 2).గండికోట.ప్రభు కుమార్ ఆర్ /ఓ అశ్వారావుపేట (వ్యాపారి) 3) పసుపులేటి.



గోపీచంద్ అలియాస్ శ్రీను ఆర్ /ఓ అశ్వారావుపేట (వ్యాపారి) 4) పుట్టా.జగదీష్ ఆర్ /ఓ వేగవరం,జంగారెడ్డిగూడెం మండలం, (వినియోగదారుడు)5) ఆవుల.సుధీర్ రెడ్డి ఆర్ /ఓ ఇర్లపాడు, శావల్యాపురం-మండలం (వినియోగదారుడు)6) తిరువీధుల కార్తీక్ ఆర్ / ఓ ఉప్పులూరు,కంకిపాడు-మండలం (వినియోగదారుడు)7).ఆర్ బుల్లా సంజయ్ ఓ.చంపాపేట్, హైదరాబాద్, ఎన్/ఓ .పెనుమూలి,దుగ్గిరాల-మండలం ( వ్యాపారి) మరియు వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన 8.రాము (సప్లయర్ ) మరియు కొంత మంది ( వినియోగదారులు) ఉన్నారని తెలిసింది. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడమైనది.అశ్వారావుపేట సిఐ పి.నాగరాజు,ఎస్సైటి.యాయతి రాజు,మరియు హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు,కృష్ణ ప్రసాద్,.పి రమేష్ రావు,రామకృష్ణ,నరేష్ బాబు .ఎమ్ భానుచందర్, ఎన్.వెంకటేశ్వరరావు, బి.సంతోష్ లు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టులు ఐక్యత చాటాలి

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**మాదిగ జర్నలిస్టు ఫోరం హసన్ పర్తి మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ ఆధ్వర్యంలో గురువారం మాదిగ జర్నలిస్టుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ హాజరై మాట్లాడుతు... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా ఎస్సీ ల వర్గీకరణ సాధించడం జరిగింది. సాధించిన వర్గీకరణ మాదిగ మాదిగ ఉప కులాలు త్వరలోనే ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ రాబోతుంది వారిని చైతన్య పరిచే బాధ్యత మీపై ఉందని అన్నారు. అదే విధంగా మండల అధ్యక్షుడు సందెల రాజు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు



పోరాడుతామని మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గౌరవ అధ్యక్షులు రాజారావు బిక్షపతి, సింగారపు బాబు ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, సహాయ కార్యదర్శి కోడేపాక శ్రీకాంత్, ఎర్ర కుమార్, గరిగే శ్రీను దేవు, సందెల కిషోర్, బొక్క రాజు, జన్ను అభిషేక్, పోగుల రాజ్ కుమార్ రేణిగుంట్ల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**


**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందు బాబులను హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందు బాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందు కోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు, రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో




ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న బుధవారం ఒక్కరోజే 221 మంది మందు బాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు, ఘన్‌పూర్ 40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చొప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందు బాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగు రీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్

**మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు ఈరోజు చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో చేర్యాల సిఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :**చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌన్సి లింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. మరి యు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని,మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవిం చి వాహనాలు నడపవద్దని సూచించారు.వాహనాలు నడిపే సమ యంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని,తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాల ని,నడిపే వాహనానికి ఇన్సూరెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్,సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు.ఈ సంద ర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.కౌన్సెలింగ్ వచ్చిన 35మందిని విడతలవారీగాకోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్,చేర్యాల ప్రొబిషనర్ ఎస్ఐ సమత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హుస్నాబాద్ షీ టీం బృందం

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండలం వేచరేణి గ్రామ దేశాయి బీడీ కంపెనీ వద్ద మహిళా చట్టాలపై వారి గ్రామానికి వెళ్లి వారి ఉన్న ప్రదేశం వద్ద కు వెళ్లి అవగాహన కల్పిస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి,ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి బీడీ కంపెనీ వద్ద ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/




ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,

# ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ చుంచనకోటలో సీపీఐ 10వ మహాసభలు

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామ సిపిఐ 10వ మహాసభల సందర్భంగా గురువారం గ్రామ చౌరస్తా వద్ద సిపిఐ జెండాను సీనియర్ నాయకుడు పొన్నబోయిన విఠలయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన మహాసభకు కామల్ల అయిలయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన అందే అశోక్ మాట్లాడుతూ. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత గత ప్రభుత్వానిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సిపిఐ ఎంతగానో కృషిచేసిందని, అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు,




రాజీవ్ వికాస పథకం, రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల సభలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని హామీని నెరవేర్చడం కోసం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక చొరవ



తీసుకొని చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు వలబోజు నరసింహ చారి, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, గుంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్

### శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర:**మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్ ని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ నియమించినట్టుగా పేర్కొన్నారు, ఈ సందర్బంగా మన ప్రియతమ నేత మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది,అదేవిదంగా గౌరవనీయులు పెద్దలు రాష్ట్ర బిజెపీ మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి పెద్ది మోహన్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ను మర్యాదపూర్వకముగా కలిసి



ధన్యవాదములు తెలియజేయడంజరిగింది,ఈ సందర్బంగా తోట నరేష్ మాట్లాడుతూ నాకు దమ్మాయిగూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా ఈ అవకాశాన్ని కల్పించినందుకు తనపై నమ్మకం ఉంచి తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి షాయశక్తుల కృషి చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి తొడ్పడతానని తెలియజేయడం జరిగింది.. ఈ సందర్బంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మీకు ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మార్గనిర్దేశం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, బీజేవైఎం కార్యదర్శి విక్రమ్ సింగ్,శేఖర్ చారి, జిల్లా ఓబీసీ మోర్చా కృష్ణ, బిలకంటి దర్మేందర్, బిజెపి 7వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డీ, పద్మావతి, బిజెపి సీనియర్ నాయకులు చక్రపాణి, రగునాథ్ సింగ్, లక్ష్మారెడ్డి, భూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, డాక్టర్ బాలయ్య, డాక్టర్ ఆంజనేయులు కుమార్, ఆనంద్, వెంకటేశ్వర్లు, చిరంజీవులు, రవీందర్ రెడ్డీ,ప్రభాకర్,లింగా సంతోష్, సుధాకర్, ప్రణీత్,పూర్ణ, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి వేతనాలు పెంచాలి

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 08:**మే, 08 ,2025, సత్తుపల్లి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సత్తుపల్లి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎండిఓ ఆఫీస్ లో మోదుగుముడి శ్రీనివాస్ అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2006లో వామపక్షాల సహకారంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం తెచ్చింది. కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుంచి ఏటేటా బడ్జెట్ తగ్గిస్తూ ఉపాధి కార్మికులకు పని చేపిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ,రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరిశ్రీనువాసు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక 98 వేల కోట్ల ఏటేటా కేంద్ర బడ్జెట్ పెరిగినా, 60 వేల కోట్లకు తగ్గించి జాతీయస్థాయిలో 9 కోట్ల పని దినాలను కోత పెట్టిందని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంలో పని దినాలు తగ్గి ఉపాధి పనికి డిమాండ్ పెరుగుతున్న సందర్భంలో పని కల్పించకుండా బడ్జెట్ తగ్గించి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఉపాధి పని కూలి గిరదని స్వచ్ఛందంగా



పని మానుకునే పద్ధతిని బిజెపి తెస్తుందని వారన్నారు. ఇందులో భాగమే కుల విభజన ,డ్రోన్ సిస్టం, రెండుపూటలా ఫోటో తీయాలనే పద్ధతి తెచ్చిందని, వారన్నారు.ఈ కాలంలో మార్చి, ఏప్రిల్, మే,లో ఇచ్చే సమ్మర్ అలవెన్సును రద్దు చేసిందని, చెరువులు, కుంటలు, కాలువలు, రైతు పంట పొలాల్లో ఎత్తుపల్లాలు చదును చేసే పనులను రద్దుచేసి, గుట్టల మీద కఠినమైన పనులను చేయించాలని నిర్ణయించిందని ఈ పనులకు రాని వారిని డ్రాప్ అయిన వారిగా లెక్కించి వారి ఉపాధి కార్డులను దాని ద్వారా ఉన్న రేషన్ కార్డులను ఆరోగ్యశ్రీ కార్డులను రద్దు చేసే కుట్ర దీంట్లో దాగి ఉందని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పని డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్లో కేంద్రంలో మూడు లక్షల కోట్లు కేటాయించి సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం ప్రతినెల 26 వేల రూపాయలు అలవెన్స్ ఇవ్వాలని వారి మీద ఆంక్షలు ఎత్తివేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల మూడు కేటగిరీలుగ కాకుండా ఒకే క్యాటగిరి కిందికి తేవాలన్నారు. 4779 జీఓను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు గ్రామ పంచాయతీలన్నింటిలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి. సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ఈ డిమాండ్ల సాధన కోసం మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు ఉపాధి కార్మికులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ,తాళ్లూరి కృష్ణ, కొత్త లక్ష్మి,చిలక మంగమ్మ, నాగమణి, శంకర్, అశోక్ ,బసిరెడ్డి, నీలాబాయి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ఆర్థిక లావాదేవీల అభివృద్ధితో పాటు వ్యవసాయ నాభార్డ్ సబ్సిడీపై ప్రజల్లో అవగాహన కల్పించాలి - రీజనల్ హెడ్ బి శ్రీనివాస్

**మన ప్రజాప్రతిని కొండపాక మండల్**సిద్దిపేట జిల్లా పరిధిలోని వెనుకబడిన యువతీ యువకులు, రైతులు, వారి ఆర్థిక ఎదుగుదల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్ సబ్సిడీ రుణాలతో పాటు ఎన్నో స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా రీజనల్ ప్రధాన బ్యాంక్ కార్యాలయం అధికారి బి శ్రీనివాస్ వివరించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో నాబాడ్ డీఈవో రాధిక, డిడిఎం నిఖిల్ రెడ్డి, జిల్లా ఎల్డిఎం బి హరిబాబులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాంకులన్ని ఆర్థిక లావాదేవిల్లల్లో ఏలాంటి ఒడిడోడుకులు లేకుండా లాభసాటిలో కొనసాగుతున్నాయంటే అందుకు ఖాతా దారులు, రైతులు, లావాదేవిలకు ప్రాధాన్యతనిస్తున్నారు. కనుక వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నాబార్డ్ సబ్సిడీ రుణాలు, నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాలగురించి ప్రతి ఖాతా




దారుడికి, రైతులకు తెలిసే విదంగా చూడాలని అన్నారు. ఉపాధి కల్పన పథకాలకు ప్రథమ స్థాయిలో ఎంపికైనా లబ్ది దారులు యాభై వేల ఋణం తీసుకున్నట్లయితే ఆ తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండ తిరిగి చెల్లించడం వల్ల, రుణ గ్రస్థులకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికి సిద్దిపేట జిల్లా పరిధిలో 65 యూనియన్ బ్యాంక్ శాఖలను కలిగి ఉందని, ఆయన బ్యాంకుల అధికారులు ఆర్థిక చేరికలను ప్రోత్సహించేవిదంగా ఖాతా దారులకు వివరించాలని తెలిపారు.అనంతరం స్వయం ఉపాధి పథకాల రుణ గ్రహీతలకు తొమ్మిది కోట్ల రూపాయలను అందజేసినట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 08:**చేగుంట మండలం కాన్యారం గ్రామం లో ఇటీవల వడ్డే హరి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి పరమాశించి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేశాడు .ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు తయ్యాబ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కన్యరా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విఠల్, సొమ్ల తండ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చాకలి అశోక్, సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్, బాధ్య నాయక్ , జెల్సింగ్ నాయక్,నవీన్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్పుల్ రంగు బెండకాయలను తింటున్నారా.. లేదా.. తినకపోతే ఈ ప్రయోజనాలను కోల్పోతారు..!



బెండకాయలు మనం తరచూ తినే కూరగాయల్లో ఒకటి. వీటితో కూర, పులుసు, వేపుడు చేస్తుంటారు. చారులోనూ బెండకాయలను వేసి తింటారు. బెండకాయలు ఎంతో రుచిగా ఉంటాయి. వీటితో అనేక రకాల వంటకాలను చేయవచ్చు. అయితే బెండకాయల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో పర్పుల్ కలర్ బెండకాయలు కూడా ఒకటి. ఆకుపచ్చని బెండకాయల తరువాత మనకు ఇవే అధికంగా లభిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఆంథోసయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ కాయలు ఆ రంగులో ఉంటాయి. ఆంథోసయనిన్స్ అనేవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పర్పుల్ కలర్ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.ఆర్థరైటిస్ నొప్పులకు..పర్పుల్ రంగు బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ బెండకాయల్లోని ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.వాపులు కూడా తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ బెండకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే క్యాన్సర్ కణాలు పెరగనీయకుండా అడ్డుకోవచ్చు. పర్పుల్ బెండకాయల్లో మ్యుసిలేజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జిగురు లాంటి పదార్థం. ఇది మన శరీరంలో చేరితే కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. దీంతో కొలెస్ట్రాల్ తొలగించబడు తుంది. జీర్ణ వ్యవస్థ ద్వారా అది బయటకు వస్తుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.షుగర్ ఉన్నవారికి..ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ బెండకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పర్పుల్ రంగు బెండకాయలను తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే పలు రకాల సమ్మేళనాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. ఈ కాయల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గేందుకు కూడా సహాయం చేస్తుంది.అనేక విటమిన్లు, మినరల్స్..పర్పుల్ కలర్ బెండకాయలలో అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ కాయల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే విటమిన్ బి9 (ఫోలేట్) గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదలకు సహాయ పడుతుంది. ఈ బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కణాలు నిర్మాణం అయ్యేలా చూస్తుంది. పర్పుల్ కలర్ బెండకాయల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి.ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి.మెటబాలిజం సరిగ్గా ఉండేలా చూస్తాయి.ల ఇలా ఈ బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఎండల దెబ్బకు తట్టుకోలేక ఎక్కువసేపు ఏసీలలో ఉంటున్నారా? జాగ్రత్త!



తెలుగు రాష్ట్రాలలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి నిప్పుల కుంపటిని తలపిస్తున్న పరిస్థితి ఉంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఏసీల వాడకం బాగా పెరిగింది. విపరీతమైన ఎండల ధాటికి తట్టుకోలేక గంటలకొద్దీ ఎసి రూముల్లో కూర్చుంటున్నారు జనాలు. అయితే ఏసీ అధికంగా ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్యాలు కలుగుతాయని చెబుతున్నారు వైద్యులు.ఎక్కువసేపు ఏసీలలో ఉంటే జరిగేదిదే ఏసీ అధిక వినియోగం వల్ల ఆరోగ్యం పైన ఎటువంటి ప్రభావం పడుతుందో ప్రస్తుతం తెలుసుకుందాం. ఏసీని అధికంగా ఉపయోగించడం వల్ల శరీరంలో తేమ తగ్గిపోతుంది. ఎక్కువ సమయం ఏసీలో గడపడం వల్ల చర్మం పొడిబారుతుంది. ఒళ్ళు కాస్త దురదగా అనిపించే ప్రమాదం ఉంటుంది. ఏసీ అధిక వినియోగం వల్ల కళ్ళు పొడిబారుతాయి.ఏసీలలో ఎక్కువ ఉంటే కళ్ళ సమస్య కంప్యూటర్లు, ల్యాప్టాప్ల మీద ఎక్కువ సమయం వర్క్ చేసే వారికి కూడా కళ్లు పొడిబారే సమస్య వస్తుంది. ఇలాంటి వాళ్లు ఎక్కువ సేపు ఏసీ లలో ఉండడం వల్ల సమస్య మరింత తీవ్రతరమవుతుంది. కళ్ళ దురద, చిరాకు పెరుగుతాయి. ఫలితంగా కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఏసీలలో చర్మ ఆరోగ్యంపై ప్రభావం ఏసీలో అధికంగా ఉండటం వల్ల చర్మంలో సహజంగా ఉండే నూనె ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో చర్మం డీహైడ్రేట్ అవుతుంది. ఏసీ నుండి వచ్చే పొడి గాలికి చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏసీల వల్ల రోసేసియా, సోరియాసిస్, తామర వంటి చర్మ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి.ఏసీతో అకాల వృద్ధాప్యం ఏసీ లలో ఎక్కువగా ఉండటం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుంది. చర్మం ముడతలు పడిపోతుంది. చర్మంలో ఎలాస్టిసిటీ తగ్గుతుంది. ఏసీ లలో ఎక్కువగా ఉండటం వల్ల జుట్టు దెబ్బతింటుంది. జుట్టు పొడిబారి ఎక్కువగా రాలిపోతుంది. దద్దుర్లు, అలర్జీలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు ఏసీలలో ఉంటే ఈ సమస్యలు .. జాగ్రత్త ఏసీలో ఎక్కువసేపు ఉండటం వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఉబ్బసం, ఇతర అంటూ వ్యాధులు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా చర్మం డీహైడ్రేట్ అవుతుంది కాబట్టి కంటిన్యూగా ఏసీలో ఉండకుండా మధ్యమధ్యలో గ్యాప్ ఇస్తూ ఉంటే మంచిది. అలాగే శరీరం డీహైడ్రేట్ కాకుండా ఎక్కువ నీటిని తీసుకోవడం మంచిది.